


మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శనివారం 05 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# ఈ నెల 6న ద్వి సహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణం

-సీతారామ ఫంక్షన్ హాల్ వేదికగా భగవద్గీత పారాయణం

-ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

భానుపురి/సూర్యాపేట కల్చరల్



జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో ఈ నెల 6న ఆదివారం ద్విసహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు బోనగిరి విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ద్వి సహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కోటి సంపూర్ణ భగవద్గీత పారాయణ మహా యజ్ఞంలో భాగంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులతో దత్త విజయానంద తీర్థ స్వామీజీ అజ్ఞానుసారం ద్వి సహస్ర గళ సంపూర్ణ భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భగవద్గీత అనేది మన జీవితాన్ని మార్చే ఒక అద్భుతమైన దివ్య గ్రంథమని అన్నారు. భగవద్గీత బోధనలు మానవ జీవితానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ గీతా సారాన్ని తెలుసుకొని తమ జీవితంలో ఆచరించాలని అన్నారు .భగవద్గీతను పఠించడం, ఆ పరమాత్మ దివ్యవాణిని వినడం అనేది మన పూర్వజన్మ సుకృతమని తెలిపారు. ఒకే చోట ఒకే సమయంలో రెండు వేల మంది సాధకులతో కలిసి పరమ పవిత్రమైన భగవద్గీత పారాయణం చేయడం జీవితంలో ఎప్పటికీ మరచిపోలేని ఒక అద్భుత ఘట్టమని పేర్కొన్నారు. ఏ వయస్సు వారైనా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఇలాంటి సామూహిక పారాయణాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, విశ్వశాంతిని పెంపొం దించడానికి దోహదపడతాయని అన్నారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం డ్లపల్లి మురళీధర్, నరేంద్రని విద్యాసాగర్, గోపారపు రాజు, కలకోటి నరసయ్య, సోమా శ్రీశైలం, దేవరశెట్టి సోమయ్య, యామా వెంకటేశ్వర్లు, గుండా వెంకన్న, గుడిపాటి రమేష్, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక భగవద్గీత పారాయణానికి విరాళం అందించిన కుక్కడపు శ్రీనివాస్

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో ఈనెల 6న జరగనున్న సామూహిక భగవద్గీత పారాయణానికి ఖర్చుల నిమిత్తం సూర్యాపేటకు చెందిన స్వాతంత్ర సమరయోధులు కుక్కడపు జానకి రామయ్య సతీమణి సక్కుబాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు కుక్కడపు శ్రీనివాస్ శుక్రవారం ఆయన నివాసంలో భగవద్గీత పారాయణ నిర్వహణ కమిటీ కన్వీనర్ బోనగిరి విజయకుమార్ రూ. 10,116 కు అందజేశారు. వీరి వెంట నిర్వహణ కమిటీ సోమ శ్రీశైలం యామ వెంకటేశ్వర్లు, గోపారపు రాజు లు ఉన్నారు.

# బ్రిలియంట్ స్కూల్ విద్యార్థి అదృశ్యం

-రాత్రి ఒంటిగంటకు పదో తరగతి విద్యార్థి కనిపించకుండా పోయిన ఘటన

భానుపురి /సూర్యాపేట టౌన్




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి రేవంత్ సాయి రాత్రి ఒంటిగంట సమయంలో అదృశ్య మైనట్లు సమాచారం. విద్యార్థి అదృశ్యంపై పాఠశాల సిబ్బంది ఇప్పటివరకు తల్లిదండ్రులకు సరైన సమాచారం ఇవ్వకుండా మభ్యపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి ఎక్కడికి వెళ్లాడు? ప్రస్తుతం ఎక్కడ ఉన్నాడు? అనే విషయాలపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. విద్యార్థి అదృశ్యంపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టినట్టు సమాచారం

# బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ సూర్యాపేటకు తీసుకవచ్చేలా కృషి

-22వ రోజు చేస్తున్న నిరాహార దీక్షలకు మద్దతు తెలిపి మాట్లాడిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట ప్రజల చిరకాల వాంఛ అయిన జాతీయ రహదారి 65 సమాంతర బుల్లెట్ రైలు కారిడార్ రైల్వే మార్గం సుగమం చేసేలా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నితిన్ గడ్కరి, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ల సహకారంతో సూర్యాపేట వాసిగా కృషి చేస్తానని మాజీ పార్లమెంటు సభ్యులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బుల్లెట్ ట్రైన్ కారిడార్ సాధన సమితి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సిఐటియు మద్దతు తెలిపి 22 వ రోజు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో నేను ఎంపీగా ఉన్న సమయం లో సూర్యాపేటకు రైల్వే సౌకర్యం కల్పించాలని కోరిన సంగతి గుర్తు చేశారు. 65 జాతీయ రహదారి సమాంతరంగా హైదరాబాద్, సూర్యాపేట, జగ్గయ్యపేట, అమరావతి, చెన్నై విశాఖ పట్టణాల మీదుగా సైంటిఫిక్ గా భూసేకరణ చేసి బుల్లెట్ ట్రైన్స్ సౌకర్యాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరా బాదులో భూముల రేట్లు పెంచడానికే ఆలైన్మెం ట్ మార్చారని ఆరోపించారు. ఎంపీగా ఉన్న సమయ ంలో చిట్యాలకు డ్రై ఫోర్ట్ ను కూడా మంజూరు చేయించాను అని గుర్తు చేశారు. బిజెపి తరపున సూర్యాపేటకు రైల్వే సౌకర్యాన్ని కల్పించేలా సాధించి తీరుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బుల్లెట్‌ట్రైన్ కారిడార్ సాధన సమితి కన్వీనర్ జానకీ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనా రాయణ,బిజెపి జిల్లా నాయకులు చలమల్ల నరసింహ, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, అఖిలపక్షాల నాయ కులు సీనియర్ జర్నలిస్ట్ భూపతి రాములు, సట్టు నాగయ్య, గండూరి శంకర్, సిఐటియు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి అందుబాటులో పోలీసు సేవలు





భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం..

సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ నర్సింహా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసుల తీరుతెన్నులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, కోర్టు కేసుల పరిస్థితి, అట్రాసిటీ కేసులు, సెంటర్ కంప్లైంట్ సెల్ పిర్యాదులు, 30 రోజుల్లో ఛార్జ్ షీట్ దాకలు, పోక్సో కేసుల దర్యాప్తు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో నమోదవుతున్న కేసులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దర్యాప్తులో జాప్యం లేకుండా కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిర్దేశిత సమయంలో దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను నిరంతరం సమీక్షిస్తూ, కేసుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణ, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు విచారణకు అవసరమైన సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి పోక్సో కేసుల్లో దర్యాప్తును అత్యంత ప్రాధాన్యతతో, వేగవం తంగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. బాధిత లకు న్యాయం జరిగేలా చట్టపరమైన నిబంధ నలను పాటిస్తూ సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాలపై ముందస్తు ప్రణాళిక రానున్న వినాయక చవితి ఉత్సవాలు, వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ముందస్తు ప్రణాళి కతో భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలోని ముఖ్య పట్టణా లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నిమజ్జన ప్రదేశాలను ముందుగానే గుర్తించి అవసరమైన పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ మ్యాప్, పార్కింగ్, ప్రజల రాకపోకలు వంటి అంశాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వినాయక మండపాల ఏర్పాటు విషయంలో నిర్వాహకులు సంబంధిత నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించాలని, మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు, విద్యుత్ సౌకర్యాలు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగ కుండా తగిన చర్యలు తీసుకునేలా చూడాలని సూచిం చారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందిం చేందుకు అధికారులు సమన్వ యంతో పనిచే యాలని జిల్లా ఎస్పీ నర్సింహా సూచించారు. ఈ కార్యక్రమ నందు ఎస్పీ వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, పోలీస్ టెక్నాలజీ, కమ్యూనికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభం

భానుపురి/సూర్యాపేట కల్చరల్



పట్టణ కేంద్రంలోని ఆరో వార్డు శాంతినగర్ నందు నూతనంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని శ్రీ లక్ష్మీనర సింహ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల గురునాథం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 5వ తేదీన మొదటి రోజు ఉదయం గణపతి పూజ, స్వస్తివాచనం, యాగశాల ప్రవేశ ము, దీక్షాధారణ అదే రోజు సాయంత్రం వాస్తు హోమం, తీర్థ ప్రసాద వితరణము, రెండవ రోజు సెప్టెంబర్ ఆరవ తేదీ ఉదయము పంగావ్యాధి వ్యాసం సాయంత్రం బలిహరణ, మంత్ర పుష్పము మూడవరోజు సెప్టెంబర్ 7వ తేదీన సోమవారం ఏకాదశి పుణ్య తిథి యందు ఉదయం పదకొండు గంటల 32 నిమిషాలకు దుర్గాదేవి, సత్తెమ్మ, మల్లేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యస్వామి, గణపతి, నంది, కీర్తి ధ్వజ, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్టాపన, మరియు ధజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవములు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు ఉప్పల వెంకటేశ్వర్లు, తల్లాడ వెంకటేశ్వర్లు, మంచాల రంగయ్య, గుండా రమేష్, గజ్జల రవీందర్, వీర్లపాటి వెంకటేశ్వర్లు, నూనె యుగంధర్లు వివరించారు. కావున ఈ మూడు రోజుల ప్రారంభ ప్రతిష్టాపన మహోత్సవాల కు పట్టణ ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా భైరు వెంకన్న గౌడ్ జన్మదిన వేడుకలు

భానుపురి/సూర్యాపేట టౌన్



అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర నాయకులు భైరు వెంకన్న గౌడ్ జన్మదిన వేడుకలను, జిల్లా నాయకులు కెక్కిరేణి నాగయ్య గౌడ్ ఆధ్వర్యంలో తాళ్లగడ్డలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భైరు వెంకన్న గౌడ్‌లి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పల్స వెంకన్న గౌడ్,కెక్కిరేణి ఆనంద్ గౌడ్,రాపర్తి సైదులు గౌడ్,రాపర్తి రమేష్ గౌడ్,భైరు మహేష్,రాపర్తి వెంకన్న,తండు పర్షి, భైరు రాజేష్,భైరు ఫణి,భైరు నిఖిల్,భైరు సాయి,నగేష్,అశోక్, నరేందర్ తదితరులు

## డిజిటల్ క్రాఫ్ సర్వేయర్లకు ఉద్యోగ భద్రత కల్పించి

**-అసిస్టెంట్ ఏఈవోలుగా గుర్తించాలి**

భానుపురి /సూర్యాపేట



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహాయకులుగా రైతులకు అవగాహన కల్పిస్తున్న తాత్కాలిక పద్ధతిన నియమించిన డిజిటల్ క్రాప్ సర్వేయర్లను అసిస్టెంట్ వ్యవసాయ విస్తరణ అధికారులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని సూర్యాపేట మండలం రామన్న గూడెం డిజిటల్ క్రాప్ సర్వేయర్ ఆరాల రమేష్ కోరారు. శుక్రవారం ఆయన రైతులకు వ్యవసాయ సేద్యంపై అవగాహన కల్పించి మాట్లాడారు. పంట సర్వే సమయంలో సబ్ సర్వేకు 7 రూపాయలు ఇస్తున్నారని అన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేయర్లకు నెలవారి వేతనం డిసిఎస్ కార్డ్స్ ఉద్యోగ భద్రత, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా కల్పించాలని తెలిపారు.

## బుల్లెట్ రైలు దీక్షకు మద్దతు పలికిన ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ కేంద్రం బతుకమ్మ చౌరస్తా డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ రహదారి 65కు సమాంతరంగా బుల్లెట్ ట్రైన్ ,రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలని, దాని సాధన కోసం జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఉమ్మడి నల్గొండ జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ భారతియ రైల్వే శాఖ వారు మొట్టమొదటి గా భారతదేశంలో 1853 లో రైల్వే ప్రవేశపెట్టారనీ 1947 స్వతంత్రం వచ్చే నాటికి దేశంలో మొత్తం 42 రైల్వే సంస్థలుగా అభివృద్ధి చెంది పనిచేస్తున్నాయనీ. 1951లో ఈ సంస్థలన్నింటినీ కలుపుకొని భారత రైల్వే,శాఖ,ప్రపంచంలోని అతి పెద్ద రైల్వే సంస్థలలో ఒకటిగా ఆవిర్భవించిందనీ గుర్తు చేస్తూ భారత రైల్వే ముఖ్యంగా దూర ప్రయాణాలకు, నగరాలలో పట్టణపు పొలిమేరలవరకు, అవసరమైన రైళ్ళను నడుపుతోందనీ పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు సూర్యాపేట జిల్లా ప్రాంతవాసులు రైలు ప్రయాణం నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు సూర్యాపేట జిల్లా కు చుట్టూ వున్నా జిల్లాలు హైదరాబాద్,నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, యాదాద్రి బోనగిరి, జనగాం, వరంగల్ పట్టనాలకు వెళ్లి ఇతర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సి వస్తుందని అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంనకు రైల్వే మార్గం లేకపోవడం ఇక్కడి రాజకీయ నాయకుల వైపల్యం అనీ అన్నారు. ఈ దీక్ష కు స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా అన్నీ వర్గాల ప్రజల యొక్క మద్దతూ రోజు రోజుకు పెరుగుతుందని, రైల్వే సాధన సమితి కొరకు జరుగుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. సూర్యాపేటకు మొదట చేసిన అలైన్మెంట్ రూట్ మ్యాప్ ప్రకారం బుల్లెట్ రైలు రావాల్సి ఉండగా కొండమల్లేపల్లి హాలియా సాగర్ మీదుగా మార్చడం అన్యాయం అనీ, దానిని రద్దు చేసి మొదట ప్రకటించిన విధంగా బుల్లెట్ ట్రైన్ ను హైదరాబాద్ చోటుప్పల్, చిట్యాల, నార్కట్ పల్లి, నకిరేకల్ సూర్యాపేట జిల్లా కోదాడ మీదుగా విజయవాడ చెన్నైకి నడపాలని వారు డిమాండ్ చేశారు.దీని ద్వారా ఈ సూర్యాపేట జిల్లా ప్రాంతానికి చెందిన ప్రజలకు విద్యా, వైద్య పరంగా, వ్యాపార వాణిజ్య పరంగా సూర్యాపేట జిల్లా చుట్టుప్రక్కల ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయానీ అన్నాను.ఈ కార్యక్రమంలో సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, ముల్లంగి జాకబ్ రాజు, జలగం జేమ్స్, చింత మనిషే, పి. మార్క్, కొండేటి లాజర్, యం. రూబెన్, పంది మార్క్, కొమ్ము హోసన్నా, మామిడి క్రిస్టోఫర్, పిట్టల సామెలు, రెంటాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# బుల్లెట్ ట్రైన్ సాధన కొరకు జల దీక్ష

భానుపురి/సూర్యాపేట టౌన్




దశాబ్దాలుగా సూర్యాపేటకు రవాణా సౌకర్యం కల్పించడం పాలకుల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ వచ్చిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ మార్చే కుట్ర పై అఖిలపక్షాల ఆధ్వర్యంలో తిరుగుబాటు కొనసాగిస్తామని జాతీయ రహదారి వెంట బుల్లెట్ ట్రైన్ కొనసాగించడమే లక్ష్యంగా ఉద్యమాలు చేస్తామని బుల్లెట్ ట్రైన్ కారిడార్ అఖిలపక్షాల పోరాట కన్వీనర్ ప్రొఫెసర్ జానకి రెడ్డి అన్నారు. బుల్లెట్ ట్రైన్ సాధన పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సద్దలచెరువు లో జరిగిన సామూహిక జలదీక్ష లో పాల్గొని ఆయన మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సూర్యాపేటకు వచ్చే బుల్లెట్ ట్రైన్ దారి మళ్లించుటకు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే కేంద్ర ప్రకటించిన విధంగా మొదటి అలైన్మెంట్ బుల్లెట్ ట్రైన్ జాతీయ రహదారి 65 వేల కొనసాగేలా ప్రకటించాలని ఆలస్యం చేస్తే ఉద్యమాన్ని ఉదృతం చేసి రాష్ట్ర రాజధానితోపాటు దేశ రాజధాని లో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. సూర్యాపేట ఉద్యమాలను తక్కువ అంచనా వేయవద్దని సూర్యాపేట ఉద్యమాలే రాష్ట్ర రాజకీ యాలను మలుపు ఇక్కడ సంఘటన లు ఉన్నాయ న్నారు. బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా అలైన్మెంట్ వెంటనే ప్రకటించాలని లేనిచో ఉద్యమాన్ని మిలిటెంట్ ఉద్యమంగా మారుతుందని ఆయన అన్నారు. సదలచెరువు వద్ద సుమారు 200 మందితో సామూహిక జల దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షాల నాయకులు పెద్దిరెడ్డి రాజా, డాక్టర్ రామ్మూర్తి, జుట్టు కొండ సత్యనారాయణ,ధర్మార్జున్, డేవిడ్ కుమార్, మట్టి పెల్లి సైదులు,చల్లమల్ల నరసింహ, జర్నలిస్టు భూపతి రాములు,బూర మల్సూర్ గౌడ్, యాదగిరిరావు, పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, వీరేంద్ర, సట్టు నాగయ్య వెలుగు వనిత, సకినాల కృష్ణ, నేరెళ్ల మధు, ముప్పాని కృష్ణారెడ్డి, రమాకాంత్, మధు బండపల్లి శ్రీనివాస్, కిరణ్, జానీ, శ్రీనివాస్, తన్నీరు వాసు, వేల్పుల వెంకన్న, మంగ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవనానికి శంకుస్థాపన

భానుపురి/సూర్యాపేట టౌన్



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ సమీపంలో అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి గారు మాట్లాడుతూ.. మార్కెట్‌కు వచ్చే రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, అడ్తీలకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నూతన భవనం నిర్మాణం పూర్తయితే అసోసియేషన్ సభ్యులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. మార్కెట్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ యండి ఫసియోదీన్ (ముక్రం), మార్కెట్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, అగ్రికల్చర్ అడ్తి అసోసియేషన్ అధ్యక్షుడు తుడి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల రవి, ఉప్పల నరసింహారావు, ఇమ్మడి శ్రీనివాస్, సోమ సోమేశ్వరరావు, బోనగిరి వెంకటేశ్వర్లు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లింగా నాయక్, బాలెంల మాజీ సర్పంచ్ రామసాని రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాలా సాజిద్ ఖాన్, పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్, షేక్ ఖాదర్, చిత్తలూరి జానయ్య, బొల్లెం వెంకన్న, షేక్ రహీం, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, తలారి రాజేష్, అనంతుల నవీన్, షేక్ గౌస్ పాషా, పిల్లల నాగరాజు, నూకల మనోజ్, రావుల రమేష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని బోధనలు నేటి మానవాళికి ఆదర్శం







భానుపురి/సూర్యాపేట టౌన్





శ్రీ కృష్ణుని బోధనలు నేటి మానవాళికి ఆదర్శనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి సూర్యాపేట పట్టణంలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోతు భాస్కర్ మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఎల్లప్పుడూ ధర్మం వైపు నిలిచారని అన్నారు. కురుక్షేత్ర యుద్ధంలో స్వయంగా ఎలాంటి ఆయుధాన్ని చేపట్టకుండా, తన వ్యూహరచనతో పాండవులకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అధర్మాన్ని అంతం చేసి ధర్మాన్ని స్థాపించడమే శ్రీకృష్ణుడి జీవితం మనకు అందించే గొప్ప సందేశమని అన్నారు. కంసుడిని సంహరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ సూత్రాన్ని ఆచరణలో చూపించారని పేర్కొన్నారు.శ్రీకృష్ణుడు భగవద్గీత ద్వారా మానవాళికి అందించిన సందేశం నేటికీ ఎంతో ప్రాసంగికమని, కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఫలితంపై ఆశను విడిచిపెట్టడం గీతా సారాంశమని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు. శ్రీకృష్ణుని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, డీసీసీ కోశాధికారి కక్కిరెని శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ లింగమంతుల స్వామి దేవస్థానం చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ డీసీసీ కార్యదర్శి రుద్రంగి రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, రాచకొండ శ్రీనివాస్, చిలుముల సైదిరెడ్డి(మార్బుల్), జూలకంటి నాగరాజు, ఆర్యవైశ్య సంఘ నాయకులు తోట శ్యామ్, పట్టణ అధ్యక్షుడు బెలిదే శ్రీశైలం, గుడిపాటి కిరణ్ ,కార్యకర్తలు, ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పటేల్ రమేష్ రెడ్డి



భానుపురి/సూర్యాపేట టౌన్





సూర్యాపేట ఆర్య వైశ్య కళ్యాణ మండపం లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం చైర్మెన్ పోటుగంటి వెంకటే శ్వర్లు, ధర్మకర్త నాగుబండి లక్ష్మీ కాంత్ పలువురు కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.